ఈమని శివనాగిరెడ్డి-స్థపతి

ఈమని శివనాగిరెడ్డి ప్రముఖ స్థపతి, చరిత్రకారుడు, పురాతత్వవేత్త, రచయిత. అనేక చారిత్రక పురాస్థలాల తవ్వకాల్లో పాల్గొన్నారు. ముంపుకు గురైన ఎన్నో పురాతన ఆలయాలను ఊడదీసి, ఎగువకు తరలించి పునర్నిర్మించారు. చరిత్ర, శాసనాలు, పురాతన స్థలాలు, కట్టడాలు, ఆలయాలు, బౌద్ధ, జైన స్థావరాలపై అనేక పుస్తకాలు రాశారు. మహాబలిపురానికి చెందిన పద్మశ్రీ వి. గణపతి స్థపతిచే **వాస్తుశిల్పవాచస్పతి** అనే బిరుదును పొందారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించే అత్యున్నత పురస్కారం **కళారత్న (హంస) అవార్డును**, తెలంగాణా సారస్వత పరిషత్ వారి **సురవరం ప్రతాపరెడ్డి సాహితీ పురస్కారాన్ని** పొందారు.

బాల్యం

శివనాగిరెడ్డి స్వస్థలం బాపట్ల జిల్లా, తెనాలి సమీపంలోగల వలివేరు. ఈయన 1955, ఏప్రిల్ 15న జన్మించారు. తల్లిదండ్రులు ఈమని అన్నపూర్ణమ్మ, భూషిరెడ్డి ఇద్దరూ వ్యవసాయ కూలీలు. ఎలాగోలా కష్టపడుతూ వారు తమ కుమారునికి చదువు చెప్పించారు. ఎడ్లపల్లి హైస్కూలులో 1972లో పదో తరగతి పాసయ్యాక తెనాలిలోని వివిఎస్ఆర్ కాలేజీలో ఎమ్ఈసీలో ఇంటర్లో చేరారు శివనాగిరెడ్డి. అయితే ఇంటర్ మొదటి సంవత్సరం వరకు మాత్రమే చదివి, ఫీజులు చెల్లించడానికి ఆర్థిక స్థోమతలేక చదువుని ఆపేశారు. ఈ క్రమంలో శివనాగిరెడ్డికి 7,8 తరగతుల్లో తెలుగు బోధించిన శ్రీమాన్ వేదాల రంగాచార్యులు అనే తెలుగు ఉపాధ్యాయుడు చొరవ చూపించి, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర సంప్రదాయ ఆలయ వాస్తు శిల్ప కళాశాలలో ఉచిత వసతితో చదువుకునే అవకాశాన్ని కల్పించారు. అక్కడే 1973-77 వరకూ నాలుగేళ్ళ పాటు శిల్పాలు చెక్కడం, ఆలయాలను నిర్మించడంలో శ్రీ టి.రామమూర్తి స్థపతి దగ్గర, కన్యాకుమారి వద్ద వివేకానంద రాక్ మెమోరియల్ నిర్మించిన శ్రీ ఎస్.కె. ఆచారి స్థపతి దగ్గర కఠోర శిక్షణ పొంది డిప్లొమా పూర్తిచేస్తూ, మరోవైపు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో దూరవిద్య ద్వారా బికామ్ డిగ్రీ పాసయ్యారు. 1977-78లో జీవనభృతి కోసం టిటిడిలో రోజుకు ఆరు రూపాయల వేతనానికి దినసరి శిల్ప కార్మికుడిగా చేరారు.



డా. ఈమని శివనాగిరెడ్డి-స్థపతి

జననం	1955 ఏప్రిల్ 15 వలివేరు గ్రామం, చుండూరు మండలం, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్
వృత్తి	సాంప్రదాయ వాస్తుశిల్పి, చరిత్ర కారుడు, పురావస్తు పరిశోధకుడు
క్రియాశీల సంవత్సరాలు	1978 - ఇప్పటి వరకు
వీటికి ప్రసిద్ధి	హిందూ దేవాలయ వాస్తుశిల్పం, చరిత్ర, శాసనాల పరిశోధన, ఆలయనిర్మాణం, పునరుద్ధరణ
జీవిత భాగస్వామి	రాజ్యలక్ష్మి
పిల్లలు	ప్రియంవద, హర్షవర్ధని
తల్లిదండ్రులు	ఈమని అన్నపూర్ణమ్మ భూషిరెడ్డి

ఉద్యోగం

శిల్పకళాశాలలో డిప్లొమా చేస్తున్న సమయంలోనే శిల్పాలు చెక్కడం, ఆలయ నిర్మాణంలో నైపుణ్యాన్ని పెంపొందించుకున్నారు. శిల్పకళలపై డిప్లొమాలో అన్ని విభాగాల్లోనూ ప్రథమునిగా ఉత్తీర్ణుడయ్యారు. ఆయన ప్రతిభను గుర్తించిన రాష్ట్ర దేవాదాయశాఖ కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని శ్రీశైలం నీటిముంపు ప్రాంత దేవాలయాల తరలింపు కార్యక్రమంలో ముందు శిల్పి డ్రాఫ్ట్స్‌మన్‌గా మరో సంవత్సరం తరువాత సహాయ స్థపతిగా ఉద్యోగాన్నిచ్చింది. అలా 1978లో మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ నుంచి శివనాగిరెడ్డి ఉద్యోగప్రస్థానం మొదలైంది. పురాతన నిర్మాణాలకి పునరుజ్జీవనాన్నిస్తూ తాను చదువుకున్న ఆలయనిర్మాణం ప్రధానవృత్తిగా అవకాశం రావడం ఎంతగానో మేలు చేసింది. మునిగిపోతున్న ప్రాంతాల్లో పురాతన ఆలయాలు, వాటిపై శిల్పకళ, ఆలయాలని ఊడదీయడం, ప్లాన్లు తయారీ, తరలింపు వంటి కార్యాచరణలో శివనాగిరెడ్డి నిమగ్నమైపోయారు. అలంపూర్లో కృష్ణా తుంగభద్రల సంగమంలోని కూడలి సంగమేశ్వరం సమీపంలోని గొందిమల్ల, చాగుటూరు, ఉప్పలపాడు, అలంపూరులోని పిచ్చుకగుళ్ళు, బుగ్గ రామేశ్వరాలయం, ప్రాగటూరు, మారమునగాల దేవాలయాలు, కొల్లాపూర్ తాలూకాలోని మల్లేశ్వరం, మంచాలకట్ట, రామతీర్థం, జటప్రోలు, ఈర్లదిన్నె, సోమశిల, చిన్నమారూరులలోని చాళుక్య, రాష్ట్రకూట, కందూరి చోళ, కళ్యాణి చాళుక్య, కాకతీయ, విజయనగర రాజులు కట్టించిన ఆలయాలను ఊడదీసి, ఎగువన పునర్నిర్మించే పథకానికి శ్రీ ఎస్.ఎం. గణపతి స్థపతి గారి పర్యవేక్షణలో ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించారు. ఆలయ నిర్మాణంలో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన పద్మశ్రీ ఎస్.ఎం. గణపతి స్థపతికి అత్యంత సన్నిహితులుగా ఉన్నారు. శ్రీశైలం జలాశయ నీటి ముంపు దేవాలయాల తరలింపులో భాగంగా కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని 102 గ్రామాల్లో ముంపునకు గురైన దాదాపు 100 దేవాలయాలను ఊడదీసి ఎగువన పునర్నిర్మించే కార్యక్రమంలో పద్మశ్రీ ఎ. వేలు, డా. బి. సుబ్రమణి, పి. మోహనరెడ్డి, సుందరరాజన్ ఇంకా అనేక తమిళ, తెలుగు స్థపతులతో కలిసి పాల్గొని ప్రధానభూమికను పోషించిన శివనాగిరెడ్డి ఆలయ నిర్మాణంలో జీర్ణోద్ధరణ జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంసంపాదించారు. **ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ ఇండియన్ టెంపుల్** ఆర్కిటెక్చర్-3 వాల్యూంలకు సంపాదకునిగా, ఇంకా **శిల్పాగమశాస్త్రాల్లో ఆలయజీర్ణోద్ధరణ,** విధివిధానాలు అన్న ప్రామాణిక గ్రంథాన్ని రచించారు.

పురావస్తుశాఖ

దేవాదాయశాఖలో సహాయ స్థపతిగా పనిచేస్తున్న శివనాగిరెడ్డి, 1981లో డా. వి.వి.కృష్ణశాస్త్రిగారి ఆహ్వానంపై రాష్ట్ర పురావస్తుశాఖలో చేరారు. ఒక పక్క పురాతన స్థలాల తవ్వకాల్లో పాల్గొంటూ, మరోపక్క పురావస్తుశాస్త్రం, భారతీయ సంస్కృతి, లిపి అధ్యయన శాస్త్రాల్లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి దూరవిద్య ద్వారా ఎంఏ డిగ్రీ ('ఏన్షియంట్ ఇండియన్ హిస్టరీ కల్చర్ అండ్ ఆర్కియాలజీ' - ప్రాచీన భారత చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్రం) పూర్తి చేసారు. ఇనుప యుగపు స్థలాలైన శేరుపల్లి, పిన్నాపురంతో పాటు, చాగటూరు, ఉప్పలపాడు, క్యాతూరు తదితర చారిత్రక తొలియుగపు స్థలాల్లో డా. బి. సుబ్రహ్మణ్యం గారితో కలిసి పురావస్తు తవ్వకాల్లో పాల్గొన్నారు. 1989-94 మధ్య కాలంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 'ప్రాచీనాంధ్ర దేశంలో కట్టడకళ-సాంకేతికాంశాలు' ('ఎవల్యూషన్ ఆఫ్ బిల్డింగ్

టెక్నాలజీ ఇన్ ఎర్లీ అండ్ మిడైవల్ ఆంధ్ర') అనే అంశంపై ప్రొ. అలోకా పరాశర్-సేన్ పర్యవేక్షణలో పీహెచ్డీ చేశారు. ఇలా ఉన్నత విద్యని సొంతం చేసుకుంటూనే పురావస్తుశాఖలో తన గురుతర బాధ్యతలు నిర్వర్తించారు. అప్పటి పురావస్తుశాఖ సంచాలకుడు డాక్టర్ వివి కృష్ణశాస్త్రి గారు చేపట్టిన తెలంగాణ ప్రాంతంలోని కాకతీయ హెరిటేజ్ ప్రాజెక్టులో కీలకంగా మారారు. జాకారం, నిడికొండ, గొడిశాల, రామానుజపురం, గణపురంలోని ఆలయాలను ఊడదీసి, కొన్నింటిని పునర్నిర్మించారు.


సంస్థలు:

వృత్తి, ప్రవృత్తి ఒకటే కావడం శివనాగిరెడ్డికి తగిన గుర్తింపుని తీసుకొచ్చింది. **ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్, ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్,** పలు విశ్వవిద్యాలయాలు నిర్వహించిన చరిత్ర, పురావస్తు శాస్త్ర సంబంధిత సదస్సుల్లో క్రియాశీలకంగా పాల్గొన్నారు. 1996 నుంచి ఇగ్నోలో పర్యాటక అధ్యయన కోర్సుకు అకడమిక్ కౌన్సిలర్గా, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థలో ఓయస్డీగా పనిచేస్తూ, ఆ అనుభవంతో 2003లో 'ఆంధ్రప్రదేశ్ లో పర్యాటక వనరులు-అవకాశాలు' అనే పుస్తకాన్ని రాశారు. ఇప్పటికీ దేశంలో ఎక్కడ ఏ సంస్థ అయినా చరిత్ర, పురావస్తుశాస్త్ర సదస్సులు నిర్వహిస్తే అక్కడ శివనాగిరెడ్డి ఉండి తీరాల్సిందే. 2012-2014 మధ్య హైదరాబాద్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్గా ఉన్న సమయంలో మాలక్ష్మి సంస్థల అధినేత యార్లగడ్డ హరిశ్చంద్రప్రసాద్ గారి ఆహ్వానంపై విజయవాడ మొఘల్రాజపురంలోని కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ అండ్ అమరావతికి సిఇఓగా శివనాగిరెడ్డి 2015 నుంచి 2020 వరకు బాధ్యతలు నిర్వహించారు. 2021లో డా. తేజస్వివిని యార్లగడ్డ అధ్యక్షురాలిగా ఉన్న ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సంస్థ సీఈఓగా దేశ వారసత్వ సంపద పరిరక్షణ పట్ల గ్రామాల్లో అవగాహన కల్పిస్తూ విశేష కృషి చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల నుంచి ఎన్నో అవార్డులు, బిరుదులు పొందారు.


బౌద్ధ స్థలాల వెలికితీత, తవ్వకాలు:

శ్రీకాకుళం జిల్లా దంతపురం, విశాఖ జిల్లా తొట్లకొండ, బావికొండ, పావురాలకొండ, గోపాలపట్నం, పెళ్లకొండ, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, సూర్యాపేట జిల్లా ఫణిగిరి తదితర ప్రాంతాల్లోని ప్రాచీన బౌద్ధ క్షేత్రాల తవ్వకాల్లో పాల్గొని విస్తృత పరిశోధనలు చేశారు. ఇటీవలికాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక బౌద్ధ క్షేత్రాలను మొదటిసారిగా వెలికితెచ్చారు. విజయవాడ నగరంలో గుణదల, మొగల్రాజపురంలోని, ధనంకొండ, ముస్తాబాదు బౌద్ధ గుహల్ని వెలికితీశారు. వరంగల్ జిల్లా పాండవులగుట్ట, అనంతపురం జిల్లా కదిరి దగ్గర, మహబూబ్నగర్ జిల్లా మూసాపేట ఇంకా అనేకచోట్ల శిలాయుగపు చిత్రకళ ఆనవాళ్లను కనుగొన్నారు. త్రిపురాంతకం ఒకనాటి బౌద్ధక్షేత్రమని నిర్ధారించారు.


రచనలు:




మహా మేఘవాహన
కలింగ ఖారవేల
ఈమని శివనాగిరెడ్డి



చాళుక్యమేరునగధీరుడు
రాజరాజనరేంద్రుడు
ఈమని శివనాగిరెడ్డి




మీరూ శాసనాలు చదవొచ్చు!
ఈమని శివనాగిరెడ్డి




అప్రతిహత శాతవాహని చక్రవర్తి
గౌతమీపుత్ర శాతకర్ణి
ఈమని శివనాగిరెడ్డి




తెలుగుభాష ప్రాచీనతకు
శాసనాలు తిరుగులేని ఆధారాలు
ఈమని శివనాగిరెడ్డి



ఆలయ జీర్ణోద్ధరణ
మహాకుంభాభిషేకం
ఈమని శివనాగిరెడ్డి



కోణార్క దేవాలయం
నిర్మాణ విశేషాలు
ఈమని శివనాగిరెడ్డి



ఆలయ నిర్మాణం
ప్రాసాద లక్షణం
ఈమని శివనాగిరెడ్డి

చారిత్రక తవ్వకాలు, పరిశోధనలు, సదస్సులకే ఆయన కృషి పరిమితం కాలేదు. ఇప్పటివరకూ 150 కి పైగా పుస్తకాలకు రచయితగా, సంపాదకునిగా చారిత్రక వారసత్వంపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారు. కేవలం తెలుగులోనే కాదు, ఆంగ్లంలో కూడా 'ఎవల్యూషన్ ఆఫ్ బిల్డింగ్ టెక్నాలజీ ఇన్ ఆంధ్రా, ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ ఇండియన్ టెంపుల్ ఆర్కిటెక్చర్, టెంపుల్ ఆర్కిటెక్చర్ ఇన్ ఇండియా, టెంపుల్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్..! బుద్ధిస్ట్ ఆర్కియాలజీ ఇన్ ఆంధ్రప్రదేశ్, బుద్ధిస్ట్ ఆర్కియాలజీ ఇన్ తెలంగాణా; జైనిజం ఇన్ తెలంగాణా, టెంపుల్స్ ఆఫ్ తెలంగాణా తదితర ప్రామాణికమైన రీసెర్చ్ అండ్ రిఫరెన్స్ గ్రంథాలు రాశారు. బౌద్ధంపై ఎన్నో పుస్తకాలు రాశారు. రెండు తెలుగు రాష్ట్రల్లో శాసనాలను వర్గీకరించి, ఆయా కాలానుగుణంగా పుస్తకాలు రూపొందించిన శివనాగిరెడ్డి, ప్రస్తుతం కొండా శ్రీనివాసులుతో కలసి 'శాసనభారతి' అనే సమగ్ర శాసన సంపుటిని నిర్మిస్తున్నారు. డా. ద్యావనపల్లి సత్యనారాయణతో కలిసి రుద్రమదేవి మరణ ధృవీకరణ శాసనాలు అన్న పుస్తకాన్ని రాస్తున్నారు.

వీటితో పాటు **'ముస్లిం పాలకుల తెలుగు శాసనాలు', 'మీరూ శాసనాలు – చదవొచ్చు'** అన్న సంపుటాల్ని తెచ్చారు.

ఈమని శివనాగిరెడ్డి రచించిన, సంపాదకత్వం (సం) వహించిన, సహరచయిత (సహ)గా వ్యవహరించిన పుస్తకాల పట్టిక:

1 సోమశిల దేవాలయాల చరిత్ర-శాసనాలు (1996)

2 శిల్పిన్స్ ఇన్ ఎర్లీ అండ్ మెడైవల్ ఆంధ్ర, త్రివేంద్రం (1997)

3 ఎవల్యూషన్ ఆఫ్ బిల్డింగ్ టెక్నాలజీ ఇన్ ఎర్లీ ఎండ్ మిడైవల్ ఆంధ్రప్రదేశ, 2 వాల్యూములు, న్యూ ఢిల్లీ (1998)

4 (సం) బుద్ధిస్ట్ ఇన్స్క్రిప్షన్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ (1998)

5 ప్రాచీనాంధ్ర బౌద్ధ శిల్పులు, హైదరాబాదు (2000)

6 దంతపురం యాన్ ఎర్లీ బుద్ధిస్ట్ సైట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ హైదరాబాదు (2002)

7 (సం) లోటస్ పెటల్స్ : బుద్ధిస్ట్ సైట్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్,హైదరాబాదు (2002)

8 (సం) ఉదయిని : పానగల్లు ఉత్సవ సంచిక, హైదరాబాదు (2002)

9 రావుబహదూర్ కందుకూరి వీరేశలింగం పంతులు పరిశోధక కేంద్రం రాజమండ్రి, హైదరాబాదు (2003)

10 శ్రీరాళ్ళబండి సుబ్బారావు ప్రభుత్వ పురావస్తు ప్రదర్శనశాల, రాజమండ్రి, హైదరాబాదు (2003)

11 శ్రీ ఆంధ్రప్రదేశ్‌లో టూరిజం: వనరులు, అవకాశాలు, హైదరాబాదు (2003)

12 కాలచక్ర సాధన, హైదరాబాదు (2006)

13 (సహ) ది విక్టోరియా జూబిలీ మ్యూజియం, ఎ కంపానియన్ గైడ్, హైదరాబాదు (2006)

14 (సహ) కొండపల్లి ఫోర్ట్ : ఎ కంపానియన్ గైడ్, హైదరాబాదు (2006)

15 (సహ) అలంపూర్, హైదరాబాదు (2006)

16 (సహ) బుద్ధిస్ట్ ఆర్కియాలకీ ఇన్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ (2008)

17 (సహ) భారతీయ చరిత్ర శూద్రదృక్పథం (మొదటిభాగం) (2008)

18 వలివేరు దేవాలయాల చరిత్ర- శాసనాలు, హైదరాబాదు (2009)

19 (సహ) శిల్ప ఆగమ శాస్త్రాల్లో సుధాశిల్పం, తిరుపతి (2009)

20 తెలుగు లిపి, భాషలకు, ఈ శాసనాలే శ్వాసనాళాలు, హైదరాబాదు (2009)

21 (సహ) శ్రీకృష్ణదేవరాయల తెలుగు శాసనాలు, హైదరాబాదు (2009)

22 కొండవీటి రెడ్డిరాజులు, కడప (2010)

23 (సహ) హేండ్ బుక్ ఫర్ ఆర్కియలాజికల్ గైడ్స్, హైదరాబాదు (2010)

24 ఆంధ్రప్రదేశ్‌లో పురావస్తు పరిశోధనలు, హైదరాబాదు (2011)

25 (సహ) బుద్ధిస్ట్ సర్వ్యూట్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు (2011)

26 (సహ) దేవాలయ వాస్తు – శిల్పరీతులు (For PG Dip in Jyothirvasthu, PSTU), 20211

27 (సహ) Tourism & Maketing Concepts : I Year Principles and Practies (MA tourism Managements PSTU) 2011

28 (సహ) Cultural Heritage of India : I Year (MA Tourisum Management : PSTU) 2011

29 (సహ) Geopgraphy of Tourism (MA Tourisum Management (PSTU) - I Year 2011

30 (సహ) Toursum Products : (MA Toruism Management) I Year, PSTU - 2011

31 (సహ) తెలుగు శిల్పులు, హైదరాబాదు (2012)

32 (సహ) తెలుగువారి దేవాలయాలు, హైదరాబాదు (2012)

33 (సం) కల్చరల్ కాంటూర్స్ ఆఫ్ హిస్టరీ & ఆర్కియాలజీ వాల్యూము 1, ఢిల్లీ (2012)

34 (సం) కల్చరల్ కాంటూర్స్ ఆఫ్ హిస్టరీ & ఆర్కియాలజీ వాల్యూము 2, ఢిల్లీ (2012)

35 (సం) కల్చరల్ కాంటూర్స్ ఆఫ్ హిస్టరీ & ఆర్కియాలజీ వాల్యూము 3, ఢిల్లీ (2012)

36 (సం) కల్చరల్ కాంటూర్స్ ఆఫ్ హిస్టరీ & ఆర్కియాలజీ వాల్యూము 4, ఢిల్లీ (2012)

37 (సం) కల్చరల్ కాంటూర్స్ ఆఫ్ హిస్టరీ & ఆర్కియాలజీ వాల్యూము 5, ఢిల్లీ (2012)

38 (సం) కల్చరల్ కాంటూర్స్ ఆఫ్ హిస్టరీ & ఆర్కియాలజీ వాల్యూము 6, ఢిల్లీ (2012)

39 (సం) కల్చరల్ కాంటూర్స్ ఆఫ్ హిస్టరీ & ఆర్కియాలజీ వాల్యూము 7, ఢిల్లీ (2012)

40 (సం) కల్చరల్ కాంటూర్స్ ఆఫ్ హిస్టరీ & ఆర్కియాలజీ వాల్యూము 8, ఢిల్లీ (2012)

41 (సం) కల్చరల్ కాంటూర్స్ ఆఫ్ హిస్టరీ & ఆర్కియాలజీ వాల్యూము 9, ఢిల్లీ (2012)

42 (సం) కల్చరల్ కాంటూర్స్ ఆఫ్ హిస్టరీ & ఆర్కియాలజీ వాల్యూము 10, ఢిల్లీ (2012)

43 (సం) ఫామ్స్ ఆఫ్ టూరిజం, హైదరాబాదు (2012)

44 (సం) తెలంగాణలో బౌద్ధం, హైదరాబాదు (2012)

45 (సం) కల్చరల్ కాంటూర్స్ ఆఫ్ హిస్టరీ & ఆర్కియాలజీ వాల్యూములు 11, ఢిల్లీ (2012)

46 బుద్ధుని చివరి రోజులు, హైదరాబాదు (2012)

47 (సం) ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ ఇండియన్ టెంపుల్ ఆర్కిటెక్చర్, వాల్యూము 1, ఢిల్లీ (2012)

48 (సం) ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ ఇండియన్ టెంపుల్ ఆర్కిటెక్చర్, వాల్యూము 2, ఢిల్లీ (2012)

49 (సం) ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ ఇండియన్ టెంపుల్ ఆర్కిటెక్చర్, వాల్యూము 3, ఢిల్లీ (2012)

50 శ్రీఉమామహేశ్వర దేవాలయం కోడేరు, హైదరాబాదు (2012)

51 శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం, అవనిగడ్డ, హైదరాబాదు (2013)

52 (సం) బోధిసిరి : ఎ ఫెస్ట్‌ష్రిఫ్ట్ టు అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఢిల్లీ (2013)

53 బుద్ధిస్ట్ హెరిటేజ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు (2014)

54 (సహ) కాకతీయ కళానిలయం – రామప్ప దేవాలయం, హైదరాబాదు (2014)

55 హెరిటేజ్ స్కల్ప్చర్ పార్క్, హైదరాబాదు (2014)

56 స్క్రాప్ స్కల్ప్చర్ పార్క్, హైదరాబాదు (2014)

57 టెంపుల్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు (2014)

58 స్కల్ప్చరల్ ఆర్ట్ ఆఫ్ ది తెలుగు పీపుల్, హైదరాబాదు (2014)

59 (సహ) బోధిసత్వ పార్క్: జాతక పానెల్స్, విజయపురి, (2014)

60 లేపాక్షి దేవాలయం, హైదరాబాదు (2014)
61 లేపాక్షి టెంపుల్, హైదరాబాదు (2014)
62 దివిసీమ ఛాయా చిత్రాలు, విజయవాడ, 2015
63 దివిసీమ దివ్య తీర్థాలు, స్వాతి, 2016
64 మన శిల్పులు, విజయవాడ (2016)
65 అప్రతిహత శాతవాహన చక్రవర్తి గౌతమీపుత్ర శాతకర్ణి, విజయవాడ (2016)
66 నాణేలు: తెలుగు భాష ప్రాచీనత, విజయవాడ (2016)
67 తెలుగువారి తొలి తరం చరిత్ర : పురావస్తు పరిశోధనలు, విజయవాడ (2016)
68 అమరావతి హెరిటేజ్ సెంటర్ అండ్ మ్యూజియం (కాలచక్ర మ్యూజియం): ఎ కంపానియన్ గైడ్, విజయవాడ (2016)
69 కొండవీటి వైభవం, విజయవాడ (2016)
70 (సహ) తెలుగువారి వారసత్వం, విజయవాడ (2016)
71 (సం) ఆంధ్రదేశ చరిత్రలో కొత్త కోణాలు, గుంటూరు (2016)
72 (సం) హిస్టరీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్: సమ్ న్యూ ఇంటర్‌ప్రిటేషన్స్, గుంటూరు (2016)
73 (సం) కృష్ణాతీరం : కృష్ణా పుష్కర సంచిక, విజయవాడ (2017)
74 యుద్ధమల్లుని బెజవాడ శాసనాలు, విజయవాడ (2017)
75 చరిత్ర శకలాలు, విజయవాడ (2017)
76 శ్రీకాకుళం దేవాలయ చరిత్ర శాసనాలు, విజయవాడ (2017)
77 (సం) ఆలయ నిర్మాణ శాస్త్రం, తిరుపతి (2017)
78 పంచనకు గురైన పంచశీల, హైదరాబాదు (2017)
79 (సం) ఆంధ్రప్రదేశ్‌లో బుద్ధ ధాతుపేటికలు, హైదరాబాదు (2017)
80 (సం) దేశభాషలందు తెలుసులెస్స, విజయవాడ (2017)
81 ధర్మచక్ర ప్రవర్తనసుత్త, విజయవాడ (2017)
82 ప్రాచీనాంధ్ర బౌద్ధ శిల్పులు, విజయవాడ, (రీప్రింటు) (2017)
83 ఆంధ్రుల సమగ్ర చరిత్ర - సంస్కృతి, హైదరాబాదు (2017)
84 ఘంటసాల స్థూపం - తవ్వకాలు, విజయవాడ (2017)
85 (సం) శాసనపద్యమంజరి, విజయవాడ (2018)
86 సోమశిల దేవాలయాల చరిత్ర శాసనాలు, హైదరాబాదు (రీప్రింటు) (2018)
87 జలదంకి దేవాలయ చరిత్ర- శాసనాలు, విజయవాడ (2018)
88 (సం) శ్రీకాకుళం కైఫియత్, విజయవాడ (2018)
89 (సం) బుద్ధజయంతి ఉత్సవ సంచిక, విజయవాడ (2018)
90 కొండపల్లి చరిత్ర, విజయవాడ (2018)

91 టెంపుల్ కన్స్ట్రక్షన్ డ్యూరింగ్ ది విజయనగర పీరియడ్, ఢిల్లీ (2018)
92 తెనాలి చారిత్రక వైభవం, విజయవాడ (2018)
93 టెంపుల్ ఆర్కిటెక్చర్ ఆఫ్ ఇండియా, ఢిల్లీ (2018)
94 కొండపల్లి చారిత్రక వైభవం, విజయవాడ (2019) (2019
95 కనకదుర్గ ఆలయ స్థల మహాత్మ్యం, విజయవాడ (2019)
96 బుద్ధిస్ట్ ఆర్కియాలజీ ఇన్ తెలంగాణ, హైదరాబాదు 2019)
97 (సం) నెల్లూరు : మారుపేర్లు, విజయవాడ (2019)
98 విజయనగర నాణేలు, గుంటూరు (2019)
99 కోటప్పకొండ చరిత్ర శాసనాలు, విజయవాడ (2019)
100 (సం) గిడుగు రామ్మూర్తి పంతులు గారి తెలుగు సవర నిఘంటువు, విజయవాడ (2019)
101 (సం) సవర పూజపాటలు, విజయవాడ (2019)
102 (సం) సవర పాటలు, విజయవాడ (2019)
103 తెలుగు శిల్పుల చరిత్ర సంస్కృతి, విజయవాడ (2019)
104 ది లెగసీ ఆఫ్ అమరావతి దెన్ అండ్ నౌ, రామచంద్రాపురం (2019)
105 మల్లంపల్లి సోమశేఖరశర్మ సురవరం ప్రతాపరెడ్డికి రాసిన లేఖలు, విజయవాడ (2019)
106 తెలుగువారి శాసనాలు, మైసూరు (2019)
107 (సం) కృష్ణాతీర పర్యాటక స్థలాలు, విజయవాడ (2019)
108 తెలుగు శిల్పుల వైభవం : వంశ చరిత్ర, శాసనాలు, విజయవాడ (2020)
109 కోటప్పకొండ, విజయవాడ (2020)
110 గుడిమల్లం పరశురామేశ్వరాలయం, విజయవాడ (2020)
111 గోనబుద్ధారెడ్డి రంగనాథ రామాయణంపై పరిశోధనలు, విజయవాడ (2020)
112 ఆంధ్రమహావిష్ణు దేవాలయ చరిత్ర, విజయవాడ (2020)
113 మాపూరు కవులూరు, విజయవాడ (2020)
114 భారతదేశంలో కరువు కాటకాలు, అవనిగడ్డ (2020)
115 కనకదుర్గమల్లేశ్వర దేవాలయ శాసనాలు, విజయవాడ (2020)
116 మహామేఘవాహన కలింగ ఖారవేల, విజయవాడ (2020)
117 (సం) బ్రహ్మజాలసుత్త, విజయవాడ (2020)
118 (సం) బుద్ధుని మహాపున్నమి సూత్రం, విజయవాడ (2020)
119 ఆసఫ్ జాహి కట్టడాలు, విజయవాడ/(2020)
120 (అను) నాణేల ఆధారంగా తెలంగాణ చరిత్ర, హైదరాబాదు 2021)
121 మీరూ శాసనాలు చదవొచ్చు. హైదరాబాదు (2021)
122 ధమ్మ సంగ్రహం, హైదరాబాదు (2021)

123 తెలంగాణలో ముస్లిం పాలకుల తెలుగు శాసనాలు, హైదరాబాదు (2022)
124 అడుగుజాడల్లో ఆనవాళ్ళు, విజయవాడ (2022)
125 తెలంగాణలో శాతవాహన వారసత్వం, హైదరాబాదు (రీప్రింటు) (2022)
126 పాములపాడు చరిత్ర శాసనాలు, సాంస్కృతిక వారసత్వం విజయవాడ (2023)
127 (సహ) కాజ గ్రామ చరిత్ర, శాసనాలు, హైదరాబాదు (2023)
128 ప్రముఖ శాసన పరిశోధకులు పివి పరబ్రహ్మశాస్త్రి, హైదరాబాదు (2023)
129 ప్రముఖ పురావస్తు పరిశోధకులు రాయప్రోలు సుబ్రహ్మణ్యం, హైదరాబాదు (2023)
130 చాళుక్య మేరునగధీరుడు రాజరాజ నరేంద్రుడు, విజయవాడ (2023)
131 అలనాటి మేటి తెలంగాణ శాసనాలు, హైదరాబాదు (2023)
132 శాసనోపాసన : డా. పుచ్చా వాసుదేవ పరబ్రహ్మ శాస్త్రి జీవన ప్రస్థానం, హైదరాబాదు (2023)
133 రాచాల గ్రామచరిత్ర, హైదరాబాదు (2023)
134 (సం) కళ్యాణమిత్ర : ఎ ట్రెజర్ హౌస్ ఆఫ్ హిస్టరీ, కల్చర్, ఆర్కియోలాజికల్ స్టడీస్, వాల్యూము 1. ఢిల్లీ (2023)
135 (సం) కళ్యాణమిత్ర : ఎ ట్రెజర్ హౌస్ ఆఫ్ హిస్టరీ, కల్చర్, ఆర్కియోలాజికల్ స్టడీస్, వాల్యూము 2. ఢిల్లీ (2023)
136 (సం) కళ్యాణమిత్ర : ఎ ట్రెజర్ హౌస్ ఆఫ్ హిస్టరీ, కల్చర్, ఆర్కియోలాజికల్ స్టడీస్, వాల్యూము 3. ఢిల్లీ (2023)
137 (సం) కళ్యాణమిత్ర : ఎ ట్రెజర్ హౌస్ ఆఫ్ హిస్టరీ, కల్చర్, ఆర్కియోలాజికల్ స్టడీస్, వాల్యూము 4. ఢిల్లీ (2023)
138 (సం) కళ్యాణమిత్ర : ఎ ట్రెజర్ హౌస్ ఆఫ్ హిస్టరీ, కల్చర్, ఆర్కియోలాజికల్ స్టడీస్, వాల్యూము 5. ఢిల్లీ (2023)
139 (సం) కళ్యాణమిత్ర : ఎ ట్రెజర్ హౌస్ ఆఫ్ హిస్టరీ, కల్చర్, ఆర్కియోలాజికల్ స్టడీస్, వాల్యూము 6. ఢిల్లీ (2023)
140 (సం) కళ్యాణమిత్ర : ఎ ట్రెజర్ హౌస్ ఆఫ్ హిస్టరీ, కల్చర్, ఆర్కియోలాజికల్ స్టడీస్, వాల్యూము 7. ఢిల్లీ (2023)
141 (సం) కళ్యాణమిత్ర : ఎ ట్రెజర్ హౌస్ ఆఫ్ హిస్టరీ, కల్చర్, ఆర్కియోలాజికల్ స్టడీస్, వాల్యూము 8. ఢిల్లీ (2023)
142 (సం) కళ్యాణమిత్ర : ఎ ట్రెజర్ హౌస్ ఆఫ్ హిస్టరీ, కల్చర్, ఆర్కియోలాజికల్ స్టడీస్, వాల్యూము 9. ఢిల్లీ (2023)
143 (సం) కళ్యాణమిత్ర : ఎ ట్రెజర్ హౌస్ ఆఫ్ హిస్టరీ, కల్చర్, ఆర్కియోలాజికల్ స్టడీస్, వాల్యూము 10. ఢిల్లీ (2023)
144 (సం) The concept and Conography of Dakshinamurthy - Siva; Hyderabad, (2023)

145 (సం) తెలుగు భాష సాహిత్యం, సంస్కృతులపై బౌద్ధమత ప్రభావం, హైదరాబాదు (2024)

146 తెలంగాణ శిథిలాలు: వ్యథాభరిత కథనాలు, హైదరాబాదు (2024)

147 బుద్ధవంశం, హైదరాబాదు (2024)

148 దక్షిణభారత వీరులు: ముసునూరు ప్రోలయ, కాపయ సోదరులు, హైదరాబాదు (2024)

149 (సం) వందేళ్ళ కింద తిరుమల తిరుపతి, విజయవాడ (2024)

150 టెంపుల్స్ ఆఫ్ తెలంగాణ, హైదరాబాదు (2024)

151 తిరుమల తిరుపతి దేవస్థానాల తెలుగు శాసనాలు, హైదరాబాదు (2025)

152 (సం) ఆలయ నిర్మాణం ప్రాసాదలక్షణం, హైదరాబాదు (రీప్రింటు) (2025)

153 కాకతీయ వైభవ దర్పణం – రామప్పదేవాలయం. హైదరాబాదు (2025)

154 (సం)హిస్టరీ అండ్ ఇన్స్క్రిప్షన్స్ ఆఫ్ కాజ విలేజ్, హైదరాబాదు, (2025)

155 (సం) టెక్నిక్స్ ఆఫ్ టెంపుల్స్ కన్స్ట్రక్షన్ డ్యూరింగ్ ది కాకతీయ పీరియడ్ ఇన్ తెలంగాణ, హైదరాబాదు (2025)

156 తెలుగు భాషప్రాచీనతకు శాసనాలు తిరుగులేని ఆధారాలు, తానా మహాసభలు, డెట్రాయిట్, 2025.

157 (సం) తెలంగాణాలో కాలచుర్య శాసనాలు, హైదరాబాదు, (2026)

158 తెలంగాణాలో పారమార జగద్దేవుని శాసనాలు, హైదరాబాదు (2026)

159 తంజావూరు దేవాలయ నిర్మాణ విశేషాలు, హైదరాబాదు (2026)

160 కోణార్క దేవాలయ నిర్మాణ విశేషాలు, హైదరాబాదు (2026)

161 జైనిజం ఇన్ తెలంగాణా (త్రూ ది ఏజెస్, హైదరాబాదు, (2026)

పురస్కారాలు:

1997 వాస్తుశిల్ప వాచస్పతి బిరుద పురస్కారం, తిరువనంతపురం.

2008 బి.ఎన్.శాస్త్రి ధర్మనిధి పురస్కారం, హైదరాబాదు

2009 ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, భాషాపురస్కారం, హైదరాబాదు

2012 యునైటెడ్ కింగ్‌డం తెలుగు అసోసియేషన్ లండన్ వారి పురస్కారం, లండన్

2018 నటశేఖర కృష్ణ జీవితసాఫల్య పురస్కారం, తెనాలి.

2018 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళారత్న (హంస) అత్యున్నత కళాపురస్కారం, విజయవాడ

2018 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గిడుగురామమూర్తి భాషాపురస్కారం, విజయవాడ

2019 దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు ప్రతిభాపురస్కారం, విజయవాడ

2020 శ్రీమండలి వెంకటకృష్ణారావు: చరిత్ర ప్రతిభా పురస్కారం, అవనిగడ్డ

2020 శ్రీలలిత కళాస్రవంతి, విజయవాడ వారి శిల్పకళారత్న పురస్కారం, విజయవాడ

2022 రాయప్రోలు సుబ్రహ్మణ్యం శతాబ్ది ఉత్సవ పురావస్తు ప్రతిభా పురస్కారం, హైదరాబాదు

2022 కవిసంధ్య సాహితీ ప్రతిభా పురస్కారం, హైదరాబాదు

2022 పోలవరపు కోటేశ్వరరావు సాహితీ పురస్కారం, విజయవాడ

2023 తెలుగు విశ్వవిద్యాలయం – శిల్పకళ ప్రతిభా పురస్కారం, హైదరాబాదు

2023 అక్కినేని నాగేశ్వరరావు వినూత్న రత్న పురస్కారం, డల్లాస్–హైదరాబాద్

2023 తెలంగాణా సారస్వత పరిషత్ వారి సురవరం ప్రతాపరెడ్డి సాహితీ పురస్కారం, హైదరాబాదు

2023 శ్రీమతి పొణకా కనకమ్మ నెలూరు వారి సాహితీ పురస్కారం, హైదరాబాద్

2023 రాజాబహదూర్ వెంకట రామారెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ వారి 154వ జయంత్యుత్సవ ప్రతిభా పురస్కారం, హైదరాబాదు.

2025 శ్రీసిటీ నెల్లూరు వారి శ్రీవాణి ఉగాది పురస్కారం, శ్రీసిటీ, నెల్లూరు

2025 వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా – తెలుగు సాంస్కృతిక సమితి వారి సాహితీ పురస్కారం, హ్యూస్టన్ (యూఎస్ఏ)

2025 24వ ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) వారి ప్రశంసాపురస్కారం, డెట్రాయిట్ (యూఎస్ఏ)

2025 చికాగో ఆంధ్రా అసోసియేషన్ – చికాగో సాహితీ మిత్రులు : తెలుగు సాహిత్యం – వారసత్వ పురస్కారం, చికాగో (యూఎస్ఏ)

2025 అమెరికా తెలుగు అసోసియేషన్ (ఆటా) వారి లిటరరీ (పురావస్తు పరిశోధన) ఎక్సలెన్స్ అవార్డు, రవీంద్రభారతి, హైదరాబాదు.

మూలాలు:

1. "పాలమూరుకు 800 ఏళ్ల చరిత్ర" (https://web.archive.org/web/20210717235104/https://m.saks .com/telugu-news/telangana/palamuru-800-years-history-gangapur-and-thatikonda-1379 679). Sakshi. 2021-07-18. Archived from the original (https://www.sakshi.com/telugu-new s/telangana/palamuru-800-years-history-gangapur-and-thatikonda-1379679) on 2021-07-17. Retrieved 2023-08-22.
2. కొచ్చెర్లకోట, డాక్టర్ శ్రీలేఖ (http://andhrabhoomi.net/content/ka lanjali-10) andhrabhoomi.net. Archived (https://web.archive.org/web/20200812121327/ht tp://andhrabhoomi.net/content/kalanjali-10) from the original on 2020-08-12. Retrieved 2023-08-22.
3. "ఆయన లేదు.. బుద్ధుడున్నాడు! ఈమని శివనాగిరెడ్డి (https://web.archive.org/web/20170409233056/http://www.andhrajyothy.com/artical?SID=395241). www.andhrajyothy.com. 2017-04-08. Archived from the original (http://www.andhrajyothy.com/artical?SID=395241) on 2017-04-09. Retrieved 2023-08-22.
4. "Books authored by Emani Sivanagi Reddy" (https://www.exoticindiaart.com/book-author/e mani%20sivanagi%20reddy/). www.exoticindiaart.com (in ఇంగ్లీష్). Retrieved 2023-08-22.
5. "వైభవంగా మండలి వెంకటకృష్ణారావు స్మారకోత్సవం" (https://www.tnilive.com/2019/09/27/mandali-venkata-krishna-rao-22nd-remembrance-ceremony/). Telugu News International - TNILIVE. 27 September 2019. Retrieved 10 April 2025.
6. Bharat, E. T. V. (13 November 2021). "Golden Jubilee: 21 న కృష్ణా జిల్లా రచయితల సంఘం స్వర్ణోత్సవం" (https://www.etvbharat.com/telugu/andhra-pradesh/state/krishna/krishna-district-writers-association-golden-jubilee-on-the-21st/ap20211113073235377). ETV Bharat News. Retrieved 10 April 2025.
7. "ప్రతాపరెడ్డి స్మారక పురస్కారాల ప్రదానం రేపు" (https://web.archive.org/web/20220707112447/htt ps://www.eenadu.net/telugu-news/ts-top-news/general/2601/122104636) web.archive.org. 7 July 2022. Archived from the original on 7 జూలై 2022. Retrieved 10 April 2025.
8. Velugu, V6 (2023-08-31). "12 మందికి తెలుగు వర్సిటీ ప్రతిభా పురస్కారాలు" (https://web.archive.or g/web/20230831062112/https://www.v6velugu.com/telugu-varsity-talent-awards-for-12-pe ople) V6 Velugu. Archived from the original (https://www.v6velugu.com/telugu-varsity-tale nt-awards-for-12-people) on 2023-08-31. Retrieved 2023-09-13.
9. "అభ్యుదయ భావకుడు నగ్నముని" (https://www.andhrajyothy.com/2021/telangana/tsngtstelang ana-518704.html) Andhrajyothy Telugu News. 31 October 2021. Retrieved 10 April 2025.

బయటి లంకెలు

- https://m.timesofindia.com/topic/emani-siva-nagi-reddy/news
- https://www.exoticindiaart.com/book-author/emani%20sivanagi%20reddy/
- https://www.si.edu/object/siris_sil_893645